పల్లవి. పంకజ నాభా, పరమ దయళా,
వేంకటాద్రి వాస, విశ్వజన పోష. ||పంకజ||

అనుపల్లవి. గంగ, మదన, జనక గోవింద దేవ,
మంగాంబిక నాథ, మంగళాకార. ||పంకజ||

1. చైతన్య జగతికి హేతువైన దేవ,
ప్రతి ప్రాణి శ్వాశకు మూలమైన వాడ,
అతి దివ్య లోచన, ఆనంద దాయి,
హితకర, శ్రీకర, శ్రీ వేంకటేశ్వర. ||పంకజ||

2. సతత సంతస దాయి, సుందరాకార,
పతిత పావన రామ, పుండరీకాక్ష,
మత్త దనుజ నాశ, మధుసూదన దేవ,
ప్రీతిగ మము బ్రోయు పద్మావతి రమణ. ||పంకజ||

3. గీత జ్ఞాన దాత, సంగీత పోష,
అతులిత ఆనంద, ఐస్వర్య దాత,
చతురానన వినుత, శంఖు, చక్ర ధర,
మాత మంగాంబిక, మనోభిరామ. ||పంకజ||

**రమాకాంతరావు చాకలకొండ** **శనివారం, 09 నవంబర్ 2013**

Visit: http://ramakantha.com /
http://lordbalajisongs.com/